ఆదిలాబాద్-మంచిర్యాల
సూర్య
తెలుగు దినపత్రిక
www.suryaa.com
♦ నిర్మల్ ♦ కొమురంభీం ఆసిఫాబాద్
ఆదివారం 08 డిసెంబర్ 2024 , పేజీలు 06

## 5వేల ఆర్థిక సహాయం అందజేత



**ఆసిఫాబాద్ ,07డిసెంబర్, సూర్య మేజర్ న్యూస్**

చిరుత పులి దాడిలో ఆసిఫాబాద్ మండలం గంటలగూడెం అటవీ ప్రాంతంలో ఆవు మృతి చెందింది. మండలంలోని బాబాపూర్ గ్రామానికి చెందిన బాధితుడు బానోత్ రాములకు చెందిన పశువులు మేత కోసం అటవీ ప్రాంతానికి వెళ్లగా చిరుత దాడి చేసి ఆవును చంపేసింది. విషయాన్ని అటవీ అధికారులకు తెలుపగా జోడేఘాట్ రేంజ్ అధికారి జ్ఞానేశ్వర్, సెక్షన్ అధికారులు మహేందర్, చంద్రకాంత్, బీట్ అధికారులు సాదిక్, స్వప్న, మారుతీలు అక్కడికి చేరుకొని పరీక్ష చేసి చిరుత పులిగా నిర్ధారించారు.బాధితునికి అటవీశాఖ ఆధ్వర్యంలో 5వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా రేంజ్ అధికారి మాట్లాడుతూ ప్రజలు పులి సంచారంకు సంబంధించిన సమాచారం ఉంటే తెలియజేయాలన్నారు. అటవీశాఖ అధికారులు ఎప్పటికప్పుడు పులికి సంబంధించిన సమాచారాన్ని తెలుపుతామని ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, సామాజిక మాధ్యమాల్లో వచ్చే వదంతులను నమ్మకూడదన్నారు.ఈ కార్యక్రమంలో ఆనిమల్ ట్రాకర్ సాయితోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

# వామ్మో గ్రామ సింహాలు







**○ మమ్మల్ని మీరేం చేయలేరు ○ ఎక్కడ చూసినా గ్రామ సింహాలు టీంలే ○ టీంలను చూశాక ప్రజలు అట్నుంచి వెళ్లాలంటే జంకుతున్న జనాలు ○ ప్రజల ప్రాణాలతో గ్రామ సింహాల చెలగాటం ○ ప్రజలు ప్రాణాలను అరచేతి పెట్టుకొని ప్రయాణం ○ గ్రామ సింహాల బాధను తొలగించాలని ప్రజలు మొర**

**తలమడుగు డిసెంబర్ 7 సూర్య మేజర్ న్యూస్:**

మమ్మల్ని మీరేం చేయలేరు అన్నట్లుగా గ్రామాల్లో బీభత్సం సృష్టిస్తూ ప్రజలను భయపెడుతూ గ్రామ సింహాలుగా పేరు తెచ్చుకున్న కుక్కలు ప్రజలకే ప్రమాదకరంగా మారడం జరిగింది అది ఎక్కడో కాదు. తలమడుగు మండల కేంద్రంలో యదేచ్చగా వందకు పైగా ఊర కుక్కలు గ్రామంలో తిరుగుతూ జనాలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. (మిగితా..2లో )

# రైతుల ఖాతాలలో

## 13 కోట్ల 67 లక్షల రూపాయలు జమ

**- జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్**

**మంచిర్యాల,డిసెంబర్07,సూర్య మేజర్ న్యూస్:**

ప్రభుత్వ ఆదేశానుసారం జిల్లాలో 315 వరి ధాన్యం కొనుగోలు ద్వారా రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసి 13 కోట్ల 67 లక్షల రూపాయల నగదు సంబంధిత రైతుల ఖాతాలలో జమ చేయడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ప్రతిపాదించిన 326 వరిధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఇప్పటి వరకు 315 కొనుగోలు కేంద్రాల ద్వారా 14 వేల 191 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయగా ఇందులో 1 వేయి 859 టన్నుల సన్నరకం ధాన్యం ఉందని, సంబంధిత 914 మంది రైతుల ఖాతాలలో 13 కోట్ల 67 లక్షల రూపాయలు జమ చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 14 రైస్ మిల్లులకు సి.ఎం. ఆర్. అనుమతులు జారీ చేయడం జరిగిందని తెలిపారు.



### జిల్లాలో విజయవంతంగా కొనసాగుతున్న

# ప్రజా విజయోత్సవాలు

**- జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే**

**ఆసిఫాబాద్ ప్రతినిధి 7 డిసెంబర్ సూర్య మేజర్ న్యూస్**

ప్రభుత్వం అధికారం చేపట్టి సంవత్సరకాలం పూర్తవుతున్నందున రాష్ట్రంలో అమలు చేస్తున్న 6 గ్యారంటీలు, సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలందరికీ తెలిసే విధంగా చేపట్టిన ప్రజా పాలన -



ప్రజా విజయోత్సవాల సాంస్కృతిక ప్రదర్శనలు జిల్లాలో విజయవంతంగా కొనసాగుతున్నాయని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే ఒక ప్రకటనలో తెలిపారు. నవంబర్ 19వ తేదీ నుండి జిల్లాలో తెలంగాణ సాంస్కృతిక సారధి జిల్లా కళాకారులచే నిర్వహిస్తున్న ప్రజా పాలన - ప్రజా విజయోత్సవాలు కొనసాగుతున్నాయని, జిల్లాలోని 15 మండలాలలో గల 57 గ్రామాలలో, ఆసిఫాబాద్, కాగజ్ నగర్ మున్సిపాలిటీలలో సాంస్కృతిక ప్రదర్శన ద్వారా ప్రజలకు వివరించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, రైతు రుణమాఫీ, ఉద్యోగాల కల్పన, యువ వికాసం, ఇతర సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు తెలియజేయడం జరుగుతుందని తెలిపారు.

### సైబర్ నేరాలపై బ్యాంక్ అధికారులు

# ప్రజలను అప్రమత్తం చేయాలి

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**



**ఖానాపూర్ సూర్య మేజర్ న్యూస్ :**

గ్రామీణ, పట్టణ ప్రాంత ప్రజలకు ఆర్థిక అక్షరాస్యత పై విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు.

శనివారం నిర్మల్ జిల్లా ఖానాపూర్ నియోజక వర్గం కడెం మండల కేంద్రంలోని హరిత రిసార్ట్లో పట్టణ, గ్రామీణ ప్రాంతాలకు ప్రజలకు అక్షరాస్యతా పై అవగాహన కల్పించేలా వాలంటీర్లకు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని మారుమూల గ్రామాల ప్రజలు సైతం ఆర్థిక అక్షరాస్యత వైపు అడుగులు వేసేలా వారికి విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు.ప్రజలందరికీ రోజు వారి జీవితంలో అవసరమయ్యే ఆర్థిక అంశాల అన్నింటిపై అవగాహనను పెంపొందించేలా కృషి చేయాలన్నారు. సైబర్ నేరాలపై బ్యాంకు అధికారులు ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు అందించు అన్ని రకాల పథకాలు, రుణాలు, బీమా సదుపాయాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ( మిగితా..2లో )

### విద్యావ్యవస్థను బలోపేతం చేసే

# దిశగా కమిషన్ దృష్టి సారిస్తుంది

**- రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యులు చారకొండ వెంకటేశ్వర్**

**ఆసిఫాబాద్ ప్రతినిధి 7 డిసెంబర్ సూర్య మేజర్ న్యూస్**

రాష్ట్రంలో విద్యావ్యవస్థను బలోపేతం చేసే దిశగా విద్యా కమిషన్ ప్రత్యేక దృష్టి సారిస్తుందని రాష్ట్ర విద్య కమిషన్ సభ్యులు చారకొండ వెంకటేశ్వర్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో విద్యావ్యవస్థ బలోపేతం, మౌలిక వసతుల కల్పనపై విద్యాశాఖ అధికారులు, సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యులు మాట్లాడుతూ జిల్లాలో వివిధ యాజమాన్యాల పరిధిలో గల పాఠశాలలను సందర్శించడం జరిగిందని, ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాలలో విద్యార్థులకు అందిస్తున్న బోధన, వసతుల కల్పన అంశాలపై రాష్ట్రమంతా పర్యటించి ప్రభుత్వానికి నివేదికలు అందించడం జరుగుతుందని తెలిపారు. సుమారుగా 600 గురుకులాలు ప్రైవేట్ భవనాలలో కొనసాగుతున్నాయని విద్య కమిషన్ దృష్టికి వచ్చిందని తెలిపారు. విద్యావ్యవస్థ బలోపేతం కొరకు డి. ఎస్. సి. ద్వారా ఉపాధ్యాయులను నియమించడం, సబ్జెక్టుల వారీగా బోధించేందుకు ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించడం జరిగిందని తెలిపారు. అన్ని ప్రభుత్వ గురుకులాలు, ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాల విద్యార్థులకు డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచడం జరిగిందని, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పోషక విలువలు కలిగిన రుచికరమైన ఆహారాన్ని అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు మెనూ ప్రకారం ఆహారాన్ని అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ( మిగితా... 2లో )



# వామ్మో గ్రామ సింహాలు



**మొదటి పేజీ తరువాయి...**

ఒకటి రెండు తిరిగితే పర్లేదు కానీ 50కి పైగా ఊర కుక్కలు కలిసికట్టుగా తిరుగుతూ ప్రజలపై మెరుగుతూ భయపెడుతున్నాయి. చిన్నారులపై వృద్ధులపై గతంలో కూడా ఈ గ్రామంలో దాడులు చేసిన సంఘటనలు కూడా ఉన్నాయి. కొన్ని రోజుల క్రితం ఓ విద్యార్థి పై మీద పడి చెవిని కొరికేయడంతో పాలు కడుపుపై, తొడలపై కండరాలను తీసేలా ప్రయత్నించాయి. దగ్గర్లో ఉన్న స్థానికులు గమనించి కుక్కల పైకి స్థానికులు వెళ్లడంతో పారిపోయాయి. ఆ బాబు వెంటనే ఆసుపత్రికి వెళ్లడంతో బాబుకి గాయాలతో మాత్రమే బయటపడ్డాడు లేకపోతే ప్రాణాలపైకి వచ్చేది. కొన్ని గ్రామాలలో బైకులపై వెళ్తున్న ప్రయాణికులను సైతం వెంబడిస్తూన్న సమయంలో బండి పైనుంచి పడి గాయాల పాలు అయిన రోజుల కూడా ఉన్నాయి. ఈ గ్రామమనే కాదు తలమడుగు మండలంలో చాలా గ్రామాలలో కుక్కల బెడత ఎక్కువ ఉన్న ప్రజలకు హాని కలిగిస్తున్న అధికారులు పట్టించుకోకపోవడం బాధాకరమే, ఇండ్లల్లో వచ్చి బీభత్సం సృష్టిస్తున్నాయి. ఇంటి యజమానులు వాటిని తరిమేసిన మళ్లీమళ్లీ వచ్చి ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. తెల్లవారుజామున రాత్రి సమయాల్లో ఒంటరిగా వెళ్లాలంటేనే భయం భయంగా ఉంటుంది. ఎక్కడ కుక్కలన్నీ కలిసికట్టుగా పైకి వచ్చి ప్రాణాలపైకి తెచ్చుకోవడం ఎందుకని గ్రామస్తులు సరిగ్గా పనులు కూడా చేయలేకపోతున్నారు. అధికారులు స్పందించి కుక్కల బెడదను తగ్గించే ప్రయత్నాలు చేస్తారో లేదా మరికొంతమందిపై దాడి చేశాక వాటిపై దృష్టి పెడతారో వేచి చూడాల్సిందే.

### సైబర్ నేరాలపై బ్యాంక్ అధికారులు

## ప్రజలను అప్రమత్తం చేయాలి

### - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**మొదటి పేజీ తరువాయి...**

ప్రభుత్వాలు తక్కువ వడ్డీకే రుణాలను అందిస్తాయని రైతులు మహిళలు బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకునేలా వారికి వివరించాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జన సురక్ష, పీఎం విశ్వకర్మ, ముద్ర, పీఎంఈజీపి, పీఎం జీవన్ జ్యోతి, అటల్ పెన్షన్



యోజన, పిఎం ఎఫ్ఎంఈ, ఇతర వ్యవసాయ రుణాలపై రైతులకు, ప్రజలకు అవగహన కల్పించారు. రుణాలు పొంది వాటిని సక్రమంగా వినియోగించడం ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని తెలిపారు. అర్హులైన వారు రుణాలు పొంది వ్యవసాయం, వాటి అనుబంధ రంగాలైన డెయిరీ, కోళ్లు, చేపల పెంపకం వంటి రంగాలలో, కుటీర పరిశ్రమ, వ్యాపార, కుల వృత్తులలో అభివృద్ధిని సాధించవచ్చునని తెలిపారు. ప్రభుత్వాలు అందించు వివిధ రకాల బీమా సదుపాయాలు సద్వినియోగం చేసుకునేలా ప్రజలకు విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. మహిళలకు పొదుపు ఆవశ్యకతను వివరించాలని సూచించారు. అదే విధంగా జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రాంగోపాల్ మాట్లాడుతూ, ప్రజలకు బ్యాంకింగ్ సేవలపై అవగాహన పెంపొందించేందుకు రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీడ్స్ స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. రైతులు, మహిళా సంఘాలు, యువతకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలు, బీమా సదుపాయం, తదితర బ్యాంక్ సేవలు, అంశాలపై విస్తృత అవగాహన కల్పిస్తారని తెలిపారు. అంతకుముందు వీడ్స్ స్వచ్ఛంద సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ పార్థసారథి ప్రజలకు ఆర్థిక అక్షరాస్యత, బ్యాంకు సేవల వినియోగంపై ఏరియా కోఆర్డినేటర్లకు అవగాహన కల్పించారు. అనంతరం ఆర్థిక అక్షరాస్యత కరదీపిక లను అధికారులతో కలిసి కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సుజాత, ఎంపీడీవో అరుణ, ఎస్బిఐ బ్యాంకు మేనేజర్ సంతోష్, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ నరేష్, అధికారులు, సిబ్బంది, సంస్థ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

### విద్యావ్యవస్థను బలోపేతం చేసే

## దిశగా కమిషన్ దృష్టి సారిస్తుంది

### - రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యులు చారకొండ వెంకటేశ్వర్

**మొదటి పేజీ తరువాయి...**

అన్ని జిల్లాలకు రెగ్యులర్ జిల్లా విద్యాధికారులను నియమించేందుకు కమిషన్ చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థుల హాజరు శాతం పెంపొందించడంతో పాటు ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్ లను పరిశీలించడం జరుగుతుందని, ప్రభుత్వ విద్యా వ్యవస్థను ప్రైవేట్, కార్పొరేట్లకు ధీటుగా నిలబెట్టేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఉపాధ్యాయులు తమ విధుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని, ప్రతి విద్యార్థి అభివృద్ధి చెందేలా, వారికి అర్థమయ్యే విధంగా పాఠ్యాంశాలను బోధించాలని తెలిపారు. ఈ సమావేశంలో విద్యాశాఖ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా నియామకమైన ఒప్పంద ఉద్యోగులను వెంటనే తొలగించాలి

**ఉట్నూర్ డిసెంబర్ 07 సూర్య మేజర్ న్యూస్**

ఉట్నూర్ మండల కేంద్రంలోని ఐటీడీఏ కార్యాలయంలో అక్రమ సిఆర్టిలు అలాగే ఇతర కాంట్రాక్ట్ ఉద్యోగాలు అక్రమంగా పొందిన వారిణి వెంటనే తొలగించాలని గిరిజన విద్యార్థుల సంఘం నాయకుడు



జాదవ్ సోమేశ్ అన్నారు. శనివారం ఆయన ఉట్నూర్ లో మాట్లాడుతూ గతసంవత్సరం విడుదల చేసిన నోటిఫికేషన్తో అధికారులు గుట్టు చప్పుడు కాకుండా సిఆర్టిల ఉద్యోగాలను అక్రమంగా భర్తీ చేస్తున్నారని దానిని వెంటనే నిలిపివేసి గిరిజన అభ్యర్థులతో సిఆర్టిలను భర్తీ చేయాలన్నారు. అలాగే ఇతర శాఖలో కూడా అక్రమా నియమకాలు జరుగుతున్న అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు నిజనిర్ధారణ చేసి గిరిజన ఆదివాసీ విద్యార్తులకు ఉద్యోగ ఉపాధి కల్పించాలని కోరారు. లేనిపక్షంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

## ఉపాధ్యాయులు సమయ పాలన పాటించాలి -మండల విద్యాధికారి మధుకర్

**జైనూర్ డిసెంబర్ 7 మేజర్ సూర్య న్యూస్**

జైనూర్ మండల విద్యాధికారి మధుకర్ ఉపాధ్యాయులు సమయ పాలన పాటించాలని అన్నారు. శనివారం మండలంలోని ఉషేగావ్, పట్నపూర్, గూడామామ్డ, జండగుడా, గ్రామాల్లోని పాఠశాలలను తనిఖీ చేశారు.



ఈ సందర్భంగా ఆయా పాఠశాలలో రికార్డులను తనిఖీ చేసి ఉపాధ్యాయులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని అలాగే ప్రతి రోజు మేను ప్రకారం ఆహారం ఇవ్వాలన్నారు.

## గురుకుల వ్యవస్థ చిన్నభిన్నం

### - విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి
### - బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ రావు
### - బీఆర్ఎస్ ఛలో గురుకుల బాట

**లక్షెట్టిపేట,డిసెంబర్ 7,సూర్య మేజర్ న్యూస్**

గురుకుల విద్యావ్యవస్థను కాంగ్రెస్ సర్కార్ గాలికొదిలేసిందని, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని బీఆర్ఎస్ రాష్ట్ర



నాయకులు నడిపెల్లి విజిత్ రావు పేర్కొన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలను స్థానిక నాయకులతో కలిసి అయన సందర్శించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ లక్షెట్టిపేట మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో, బిఆర్ఎస్వి ఆధ్వర్యంలో తనిఖీ చేశామని, నడిపెల్లి దివాకర్ రావు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు, స్కూలు కట్టించి మంచి వసతులు కల్పించామని, కాంగ్రెస్ సర్కార్ కనీసం మెయింటైన్ చేయాలేక పోతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం గురుకుల పాఠశాలల యొక్క భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మార్చి వేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. గత 11 నెలలోనే కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంతో దాదాపు 50 మంది విద్యార్థులు వివిధ కారణాలతో ప్రాణాలు కోల్పోయారన్నారు. ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి గిరిజన గురుకుల పాఠశాలలో శైలజ అనే విద్యార్థిని కలుషిత ఆహారం తిని 21 రోజులు చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోవడం జరుగిందని అయన గుర్తు చేశారు. కేసీఆర్ పాలనలో గురుకుల పాఠశాల నిర్వహణలో పేద వర్గాలైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల్లో ఉన్న పేద విద్యార్థుల కోసం 11 వందల గురుకుల పాఠశాలను ఏర్పాటు చేశారన్నారు. అన్ని వర్గాలకు నాణ్యమైన విద్యను అందించాలని ఏర్పాటు చేసిన గురుకుల పాఠశాల వ్యవస్థను చిన్న భిన్నం చేయడానికి కాంగ్రెస్ సర్కార్ కంకణం కట్టుకుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక గురుకుల పాఠశాలల యొక్క వ్యవస్థ ప్రశ్నార్థకంగా మారిందన్నారు. గురుకులాల్లో నాణ్యమైన భోజనం, విద్య అందకా విద్యార్థులు రోడ్లపైకి వచ్చి ఈ పురుగులు అన్నం తినలేమని ప్రశ్నిస్తున్న పరిస్థితి దాపురించిందన్నారు. గత 10 సంవత్సరాల కేసీఆర్ పాలనలో ఒక్క విద్యార్థి మరణించిన సంఘటన ఉందా అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అయన వెంట మున్సిపల్ చైర్మన్ నల్మాసు కాంతయ్య, వైస్ చైర్మన్ పోడేటి శ్రీనివాస్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.



## నియోజకవర్గ అభివృద్దే లక్ష్యం

### - చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్

**మందమర్రి, డిసెంబర్ 7, సూర్య మేజర్ న్యూస్.**

చెన్నూరు నియోజకవర్గ సమగ్రాభివృద్దే లక్ష్యంగా ముందుకు వెళు తున్నట్లు చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. శనివారం మందమర్రి మండలంలో పర్యటించి ఒక కోటి 20 లక్షల ఎన్ఆర్ఈజిఎస్ నిధులు, ఒక కోటి 57 లక్షల ఈజిఎస్ నిధులతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మండలంలోని పొన్నారం గ్రామంలో 25.89 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు, జిల్లా పరిషత్ పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, అభివృద్ధి పనులకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయనటువంటి రైతు రుణమాఫీ ఒకే దఫాలో రెండు లక్షల రూపాయల రైతు రుణ మాఫీ చేసి రైతులకు అండగా నిలిచింది కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మాత్రమేనని అన్నారు. పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లను జనవరి నుంచి అందించేందుకు సిఎం రేవంత్ రెడ్డి ప్రణాళికలు రూపొందిస్తున్నారని, చెన్నూర్ నియోజకవర్గంలో అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో చెన్నూర్ మాజి ఎమ్మెల్యే నల్లాల ఓదెలు, మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గందే రాంచందర్, మండల ఇన్చార్జి కాడారి జీవన్ కుమార్, మండల నాయకులు ఓడ్నాల కొమురయ్య, గ్రామ కమిటీ నాయకులు మాసు సంతోష్ కుమార్, రాజలింగు, బేర సమ్మయ్య, బొజ్జ రాములు, కుంటాల పోచయ్య, కోలా భూషణం, అనిల్, రవి, వినయ్, చిందం శంకర్, కురిమిళ్ల శంకర్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

**సోన్, డిసెంబర్ 7 సూర్య మేజర్ న్యూస్:**

మండలంలోని పాక్ పట్ల, న్యూ వెల్మల్ గ్రామాలలో శనివారం రైతు పండుగలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి అభిషేకం చేశారు. పాక్ పట్లలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మధుకర్ రెడ్డి సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం సంవత్సరం పూర్తి చేసిన సందర్భంగా, సీఎం రేవంత్ రెడ్డి, అనేక రంగాలలో సంక్షేమ పథకాలను అమలు చేశారని, వ్యవసాయ రంగంలో రైతులకు గిట్టుబాటు



ధరను, బోనస్‌లను అందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు గడ్డం స్వామి, గంగాధర్, న్యూ వెల్మల్ రైతులు, పాకుపట్ల రైతులు తదితరులు పాల్గొన్నారు.

# తిర్యానిలో ఆటోల బంద్

**తిర్యాని డిసెంబర్ 7 సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలంటూ ఆటో డ్రైవర్ రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు తిర్యాని మండలంలో శనివారం రోజున ఆటోల బంద్ కార్యక్రమాన్ని నిర్వహించి స్థానిక కొమరం భీమ్ చౌరస్తాలో ఆటో డ్రైవర్లు నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమానికి మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు పిఎసిఎస్ చైర్మన్ చుంచు శ్రీనివాస్, తుడుం దెబ్బ జిల్లా ఉపాధ్యక్షులు భగవంతురాలు వారి మద్దతు ప్రకటించారు. అనంతరం వారు మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ఆటో డ్రైవర్లు ఆర్థికంగా చితికిపోయారని



తెలిపారు. ప్రభుత్వం వెంటనే ఆటో డ్రైవర్ల సమస్యలను పరిష్కరించి జీవన భృతి పాటు ఇన్సూరెన్స్ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు జుంగోని లింగమూర్తి గౌడ్,పెరుమాండ్ల ఆనంద్, పూదారి మల్లేష్, పులి కృష్ణ, కొండ రవి, తోట ప్రవీణ్, సాగర్, చిన్ను మడవి రాజేష్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు సమస్యలను

# వెంటనే పరిష్కరించాలి

**బెల్లంపల్లి, డిసెంబర్ 7, సూర్య మేజర్ న్యూస్:**

రైతు సమస్యలను వెంటనే పరిష్కరించాలని హైదరాబాదులోని అగ్రికల్చర్ కమిషనర్ అండ్ డైరెక్టర్ బీవీ గోపి(ఐఏఎస్)కు వినతి పత్రం అందజేసిన ఎంసీపీఐయు పార్టీ మంచిర్యాల జిల్లా నాయకులు. తదుపరి ఎంసీపీఐయు పార్టీ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ మాట్లాడుతూ మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గంలోని రైతులు అధికంగా పత్తి పంట సాగు చేసుకుంటారని ఇక్కడ రైతులు సిసిఐ లో పత్తి అమ్ముటకు రైతులు వెళ్తే దళారులు కుమ్మక్కై టోకెన్లు ఇవ్వకుండా బ్లాక్ చేస్తూ రైతులను ఇబ్బందులకు గుర్తిస్తున్నారని నేరుగా దళారులు పత్తి కొనుగోలు చేస్తున్న తక్కువ రేటు ఇచ్చి




సీసీఐలో కుమ్మక్కై టోకెన్లు తీసుకుంటూ అధిక ధరలకు అమ్ముకుంటూ రైతులకు నష్టం కలిగిస్తున్నారని గతంలో ఒక రైతు పండించిన పత్తికి గిట్టుబాటు ధర రాక కుటుంబంతో సహా ఆత్మహత్య చేసుకున్నారని, కావున ఇలాంటి సంఘటనలు పునావృతం కాకుండా తగిన చర్యలు తీసుకొని పండించిన పత్తి రైతుకు న్యాయం చేయాలని, అంతేకాకుండా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ను నియమించాలని, రెగ్యులర్ సెక్రెటరీ నియమించాలని విన్నవించడం జరిగిందని అన్నారు.

# ప్యాడి సెంటర్‌ను పరిశీలించిన తాసిల్దార్ సూర్యప్రకాష్

**తిర్యాని డిసెంబర్ 7 సూర్య మేజర్ న్యూస్**

తిర్యానీ మండలంలోని స్థానిక గంభీరావుపేట



గ్రామపంచాయతీలో గల ప్యాడి సెంటర్‌ను శనివారం తిర్యానీ తాసిల్దార్ సూర్య ప్రకాష్ తన బృందంతో కలిసి పరిశీలించారు అనంతరం ఆయన అక్కడున్న వడ్లలో తేమ శాతాన్ని పరిశీలించి రైతులతో మాట్లాడారు. వడ్లలో తేమశాతం 17% కంటే రైతులు చూసుకోవాలని సూచించారు ప్రస్తుత వడ్లలో తేమశాతం ఎక్కువ ఉన్నందున ఇంకో రెండు రోజులు వడ్లను ఎండలో ఉంచాల్సిందిగా రైతులకు సూచించారు అనంతరం ఐకెపి సెంటర్ ద్వారా వడ్లు కొనుగోలు చేస్తారని పేర్కొన్నారు.

## తాసిల్దార్లకు సన్మానం

బదిలీపై వెళ్లిన తాసిల్దార్ సునీల్ కుమార్ దేశ్ పాండే ను తాసిల్దార్ సూర్యప్రకాష్ కార్యాలయ సిబ్బంది రేషన్ డీలర్లు ఘనంగా ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. అనంతరం నూతన తాసిల్దారుగా బాధ్యతలు స్వీకరించిన సూర్య ప్రకాశం కూడా ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మల్లేష్ డిప్యూటీ తాసిల్దార్ వంశీకృష్ణ, కార్యాలయ సిబ్బంది రేషన్ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.



# డిసెంబర్ 9 లోగా వేతనాలు పెంచకుంటే 10న ప్రజా భవన్‌కు వచ్చుడే

**- సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు పెంచుతామని ఇచ్చిన హామీని నెరవేర్చాలి**

**- వేతనాలు పెంచకుంటే ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయలనే పోరాట కేంద్రాలుగా మారుస్తాము.**

**- సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం సిఐటియు రాష్ట్ర అధ్యక్షుడు: దూలం శ్రీనివాస్**



**రామకృష్ణాపూర్,డిసెంబర్ 07,సూర్య మేజర్ న్యూస్.**

కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు డిసెంబర్ 9 లోపు వేతనాల పెంపుపై స్పష్టమైన ప్రకటన చేయాలి. లేకుంటే డిసెంబర్ 10న చలో ప్రజా భవన్ కు సింగరేణి కాంట్రాక్టు కార్మికులు కదిలి రావాలని మంచిర్యాల జిల్లా రామకృష్ణపూర్ పరిధిలోని సివిక్ కార్మికుల అడ్డ మీటింగ్లో సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు దూలం శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా దూలం శ్రీనివాస్ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో తమ ప్రభుత్వం ఏర్పడితే నెల రోజుల్లో సింగరేణి కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచుతామని కోల్ బెల్ట్ ఎమ్మెల్యేలు అలాగే గోదావరిఖని బహిరంగ సభకు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా హామీ ఇవ్వడం జరిగింది. ఈ డిసెంబర్ 9న ప్రభుత్వం ఏర్పడి సంవత్సరకాలం అవుతుంది. కానీ కార్మికులకు ఇచ్చిన హామీ మాత్రం నీళ్ల మూటగానే మిగిలిపోయింది. కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచే విషయంలో గత పాలకుల అడుగుజాడల్లోనే ఈ పాలకులు నడుస్తున్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు లేక కుటుంబాలను పోషించుకోలేని దుస్థితిలోకి నేడు కాంట్రాక్ట్ కార్మికులు వెళ్తున్నారు. ఈ డిసెంబర్ 9 లోగా వేతనాలు పెంచుకుంటే 10న ప్రజా భవన్ కు రావడమే కాదు ,ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులను మా పోరాట కేంద్రాలుగా మలిచి, మరో ఉద్యమానికి సైతం సిద్ధమైద్దామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంపత్, వెంకటేశ్వర్లు, అరుణ్, నరేష్, లక్ష్మి, అనిత, శారద, విజయ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్ పోటీలను

# ప్రారంభించిన ఎంపీ ఓ

**చింతలమానేపల్లి,డిసెంబర్7,సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల విద్యాలయంలో సీఎం కప్ పోటీలను శనివారం ఎంపిఓ సుధాకర్ రెడ్డి ప్రారంభించారు. కేజీబీవీ బాలికల విద్యాలయంలో ప్రారంభించిన సీఎం కప్ పోటీలలో విద్యార్థినిలు ఉత్సాహంగా పాల్గొని కబడ్డీ, కోకో వంటి ఆటలు ఆడారని ఎంపీవో తెలిపారు. కేజీబీవీ వార్డెన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# కష్టమైన ఇష్టంతో చదివితే ఉన్నత శిఖరాలకు ఎదగవచ్చు

**-న్యాయ విజ్ఞానసదస్సులో మాట్లాడుతున్న సివిల్ జడ్జి అసదుల్లా షరీఫ్**

**జన్నారం, డిసెంబర్ 07, సూర్య మేజర్ న్యూస్ :**

కష్టమైనా ఇష్టంతో చదివితే ఉన్నత శిఖరాలకు ఎదగడానికి అవకాశం ఉంటుందని ప్రతి ఒక్క విద్యార్థి ఆ దిశగా ప్రయాణించాలని లక్షెట్టిపేట సివిల్ జడ్జి మహమ్మద్ అసదుల్లా షరీఫ్ అన్నారు. శనివారం జన్నారం మండల కేంద్రంలో గల రాఘవేంద్ర ఉన్నత పాఠశాలలో జరిగిన న్యాయ విజ్ఞాన అవగాహన సదస్సులో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జడ్జి అసదుల్లా షరీఫ్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. చిన్న వయసులోనే విద్యార్థులు చక్కగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదిగితే జన్మనిచ్చిన తల్లిదండ్రులు ఎంతో సంతోషపడతారన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. అదేవిధంగా దేశంలో న్యాయవ్యవస్థ పటిష్టంగా ఉందని, న్యాయం జరగాలంటే కోర్టుకు వెళ్లవలసిన పరిస్థితి ఉంటుందని అన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అప్పుడే సమస్యలను పరిష్కరించుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. తగాదాలతో చిన్నచిన్న తగాదాలతో ఘర్షణలకు దిగి అనవసరంగా కేసుల్లో ఇరుక్కుని బంగారు జీవితాలను పాడు చేసుకోవద్దన్నారు. సోషల్ మీడియాలో ఇతరులను రెచ్చగొట్టే విధంగా పోస్టులు చేస్తున్నారని దీంతో కేసుల్లో ఇరుక్కోవలసిన పరిస్థితి ఏర్పడుతుందని పోస్టులు చేసే ముందు చాలా జాగ్రత్తగా పరిశీలించి పోస్ట్ చేయాలన్నారు. యువతి యువకులు బైకులపై త్రిబుల్ సవారీ చేస్తున్నారని, ప్రమాదాలు జరిగినప్పుడు రకరకాల ఇబ్బందులు పడవలసి వస్తుందన్నారు. ప్రతి ఒక్కరు లైసెన్స్ కలిగి ఉన్నప్పుడే బైకులు నడపాలన్నారు. అదేవిధంగా




గంజాయి మత్తులో పడి యువకులు జీవితాలను పాడు చేసుకోవద్దని, దేశంలో గంజాయి సరఫరా పైనే ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, గంజాయి వైపు వెళ్లి తల్లిదండ్రులకు దూరం కావద్దన్నారు. చిన్నపిల్లలు సెల్ ఫోన్లు వాడడం మానుకోవాలని దీంతో లాభం కన్నా నష్టమే ఎక్కువ ఉంటుందని గుర్తుంచుకోవాలన్నారు. ఈ సందర్భంగా యాజమాన్యం పాఠశాల యాజమాన్యం షరీఫ్ ను జడ్జి అసదుల్లా షరీఫ్ ను శాలువాతో సన్మానించి షీల్డ్ ను అందజేశారు. ఈ అవగాహన సదస్సులో రాఘవేంద్ర విద్యాసంస్థల చైర్మన్ ఎర్ర చంద్రశేఖర్, ఏజీపీ సత్యం, లక్షెట్టిపేట బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు కిరణ్ కుమార్, రాజేశ్వర్, గుర్రం రాజారాంరెడ్డి, పద్మ, రాజేశ్వరరావు, శివశంకర్, సత్య గౌడ్, సంతోష్, రహమతుల్లా, నగురు రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

# సమీపిస్తున్న స్థానిక సమరం...

## - పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న సర్పంచ్ అభ్యర్థులు



**జన్నారం, డిసెంబర్ 07, సూర్య మేజర్ న్యూస్ :**

తెలంగాణ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలకు వచ్చే సంవత్సరం జనవరిలో నోటిఫికేషన్ జారీ చేయడానికి అన్ని ఏర్పాట్లు చేస్తుండడంతో రణరంగంలో ఉండటానికి సర్పంచ్ అభ్యర్థులు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నారు. రిజర్వేషన్ ప్రక్రియ ఇంకా పూర్తికాకముందే పోటీలో ఉండటానికి నేనంటే నేను అంటూ ప్రజలను మచ్చగా చేసుకోవడానికి వీధుల్లో తిరుగుతూ ఇప్పటినుంచే విందులు వినోదాలతో కూడగట్టుకుంటున్నారు. రిజర్వేషన్ జనరల్ అయిన బీసీ అయినా సరే పోటీలో ఉండి తీరుతామని అన్ని రంగాల్లో ముందున్న వ్యక్తులు ఖరాఖండిగా చెప్పుతున్నారు. జన్నారం మండలంలో 29 గ్రామపంచాయతీలు ఉండగా ఇందులో కొన్ని గ్రామపంచాయతీలలో పోటీ తీవ్రత ఉండే అవకాశాలున్నాయి. ముఖ్యంగా మండలానికి ముఖద్వారమైన పొనకల్ మేజర్ పంచాయతీ పై యోధాన యోధులు దృష్టి సారించారు. డబ్బు ఎంతవరకైనా ఖర్చు చేయడానికి సిద్ధపడుతున్నారు. ఒకవేళ బీసీ అయితే మాత్రం అంత పరిస్థితి ఉండకపోవచ్చనే అభిప్రాయాలు ఉన్నాయి. జనరల్ కు కేటాయిస్తే మాత్రం ఇప్పటి పరిస్థితులను బట్టి చూస్తే తాజా మాజీ సర్పంచ్ జక్కు భూమేష్, తాజా మాజీ జెడ్పిటిసి ఎర్ర చంద్రశేఖర్ పేర్లు మాత్రం ప్రముఖంగా వినిపిస్తున్నాయి. ఇందులో నిర్మల్ నీటిపారుదల శాఖలో సీనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న గడ్డం శ్రీనివాస్, బ్రాందీ షాపు యజమాని యాదగిరి కృష్ణారావులు సైతం పోటీలో ఉంటున్నట్లు ప్రచారం జరుగుతుంది. అదేవిధంగా వికాస్ డిగ్రీ కళాశాల మాజీ కరస్పాండెంట్ అంజిత్ రావు పేరు సైతం వినిపిస్తోంది. వీరి మధ్యలో మాజీ ఎంపీటీసీ రాగుల శంకర్ గత కొన్ని నెలల నుంచే ప్రచారం ప్రారంభించారు. జనరల్ అయినా బీసీ అయినా పోటీలో ఉంటానని గతంలో తాను ఎంపీటీసీగా, తన భార్య రాగులు శైలజ సర్పంచ్ గా చేసిన పనులను చూసి ప్రజలు కచ్చితంగా ఆశీర్వదించి గెలిపిస్తారని నమ్మకం ఉందనే ఆలోచనతోనే రాగుల శంకర్ తనదైన శైలిలో ముందుకు సాగుతున్నారు. పొనకల్ మేజర్ పంచాయతీలో రిజర్వేషన్ బీసీకి కేటాయిస్తే పోటీలో చాలామంది ఉండే అవకాశం ఉంది. ఆశావాహుల్లో తాజా మాజీ ఉపసర్పంచ్ బాలసాని శ్రీనివాస్ గౌడ్, మాజీ వార్డు సభ్యులు భీనవేని గంగన్న యాదవ్, కడార్ల నర్సయ్య, మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షులు బాదం పెల్లి నివాసి కాషెట్టి లక్ష్మణ్, నోముల రాజ్ కుమార్, తదితరులున్నారు. మిగతా కొన్ని గ్రామపంచాయతీలలో నువ్వా నేనా అనే రీతిలో ఆయిలేదు సోయిలేదు కొడుకు పేరు సోమలింగం అనే రీతిలో కొందరు సర్పంచ్ అభ్యర్థులమంటూ ముమ్మరంగా ప్రచారం చేసుకుంటున్నారు. కామన్ పల్లి, దేవుని గూడా, చింతలపల్లి, బాదంపల్లి, రేండ్లగూడ, కలమడుగు, తపాలాపూర్, చింతగూడ, రోటి గూడ, ఇందన పల్లి, కిష్టాపూర్, జన్నారం గ్రామాలలో రిజర్వేషన్ ఏదైనా పోటీ చేయడానికి మాజీ ప్రజాప్రతినిధులు, కొత్తవారు సైతం సమరంలో ఉంటూ తమ సత్తాను చూపించుకోవడానికి కత్తులు నూరుకుంటున్నారు. ఈ ఎన్నికలు సామాన్య ప్రజలకు కొంత లాభం చేకూర్చే విధంగా ఉంటాయని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పుడే ఈ పరిస్థితి ఉంటే నోటిఫికేషన్ వెలువడిన తర్వాత పరిస్థితి ఏ విధంగా ఉంటుందో వేచి చూడాల్సిందే.

## గ్రామీణ క్రీడాకారుల నైపుణ్యాన్ని వెలికితీయడం కోసమే సీఎం కప్ క్రీడ పోటీలు- ఎంపీడీవో మల్లేష్

**తిర్యాణి, డిసెంబర్ 7 సూర్య మేజర్ న్యూస్**

గ్రామీణ ప్రాంతాల్లో నైపుణ్యం కలిగిన క్రీడాకారులు ఎంతో మంది ఉన్నారని వారి ప్రతిభను వెలికి తీయడం కోసం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈరోజు మరియు రేపు గ్రామీణ స్థాయిలో క్రీడా పోటీలను నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని ఈ నెల 10, 11, 12,తేదీలలో మండల కేంద్రంలో నిర్వహించే క్రీడ పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందని తిర్యాణి ఎంపీడీవో మల్లేష్ తెలిపారు. ఈరోజు స్థానిక ప్రభుత్వ ఆశ్రమ బాలుర పాఠశాలలో ప్రారంభమైన గ్రామీణ



స్థాయి క్రీడా పోటీలను జిల్లా క్రీడల అధికారి మీనా రెడ్డి తో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం ఎంపీడీవో మల్లేష్ మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో చదువుకున్న చదువుకోకపోయినా క్రీడలో నైపుణ్యం కలిగిన వారు సంబంధిత పంచాయతీ కార్యదర్శిని లేదా తనని సంప్రదించవచ్చని తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని మండల స్థాయి జిల్లా స్థాయి రాష్ట్రస్థాయిలో ఆడించడం జరుగుతుందని తెలిపారు. అథ్లెటిక్స్, ఫుట్ బాల్, వాలీ బాల్, కబడ్డీ, ఖో- ఖో మరియు యోగ. లో నాకు ఇప్పటినే ఉన్న క్రీడాకారులు ఆన్లైన్లో తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో గిరిజన క్రీడల అధికారి బండ మీన రెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకర్, పి డి లక్ష్మణ్, అథ్లెటిక్స్ కోచ్ విద్యాసాగర్, పి డి రవి, సీనియర్ క్రీడాకారులు పాఠశాల ఉపాధ్యాయలు పాల్గొన్నారు.

## పారిశుద్ధ కార్మికులకు దుప్పట్ల పంపిణీ

**బోథ్, డిసెంబర్ 7,సూర్య మేజర్ న్యూస్**

బోథ్ మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ పారిశుద్ధ కార్మికులకు మాసం లక్ష్మీ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులకు ఎంపిడివో రమేష్, ఈ ఓ అంజయ్య,చైర్మన్ మాసం అనిల్ కుమార్ చేతుల మీదుగా దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం ఎంపిడివో



రమేష్ మాట్లాడుతూ ఇలా అమ్మ,అన్న పేరు మీద సేవలు చేయడం చాలా అభినందనీయం అని కొనియాడారు. ఇలాగే మరిన్ని సేవలు చేయాలి అని కార్మికులు ఉదయం లేచి పనులకు వెళ్తారు అని బోథ్ లో చలి తీవ్రత చాలా ఉంటది, కనుక కార్మికులకు కష్టం రావద్దు అని వారికి అనుకూలంగా ఉండే దుప్పట్లు ఇవ్వడం చాలా గొప్ప మనసు అని, చిన్న వయస్సులో ఇంత సేవ చేయడం చాలా గొప్ప విషయం అని తెలిపారు. భవిషత్తులో కూడ ఇలాగే కార్మికులకు తోడ్పాటు ఇవ్వాలి అని కోరారు. ఈ కార్యక్రమం లో సిబ్బంది అసిఫ్,గంగన్న,గంగయ్య,అన్వేష్ తౌటు మరియు సొసైటీ సభ్యులు, గ్రామ పంచాయితీ కార్మికులు పాల్గొన్నారు.

## ఆవుల మందపై పులి దాడి

### - మూడు ఆవులకు గాయాలు

**వేమనపల్లి సూర్య మేజర్ న్యూస్**

సంపుటం అడవి ప్రాంతంలోఆవుల మందపై పులి దాడి దాడి చేసినట్లు రేంజర్ దయాకర్ శనివారం తెలిపారు.ఆవులు అడవిలోకి



మేతకు వెళ్లిన గ్రామంలో చెట్ల పొదలలో ఉన్న పులి ఒక్కసారి ఆవుల మందపై దాడి చేయగా ఒక ఆవుకు తీవ్ర గాయాలు అయినట్లు కుబేడే హనుమంతు అన్నారు.ఇంకా మిగతా రెండు ఆవుల జాడ తెలియవలసి ఉందని అన్నారు. దయాకర్ మాట్లాడుతూ పత్తి తీసేయ్ కూలీలు గుంపులు గుంపులుగా వెళ్లాలని పత్తి తీసే క్రమంలో అల్లరి చేస్తూ పత్తులు తీయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎఫ్ఎస్ఓ బేగ్ బేస్ క్యాంప్ సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్‌గా అధ్యక్షుడిగా ఎన్నికైన కోకస్మనూర్ వాసి

**ఇచ్చోడ,డిసెంబర్ 6, సూర్య మేజర్ న్యూస్ :**

కోకస్ మన్నూర్ గ్రామానికి చెందిన కండ్లి శివకుమార్ తెలంగాణ గజిటెడ్ ఆఫీసర్స్ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులుగా ఎన్నికయ్యారు ఇచ్చోడ మండలం లోని కోకాస్ మన్నూర్ గ్రామానికి చెందిన కాండ్లి ముతన్న వచ్చాలమ్మ ద్వితీయ కుమారుడు బజార్హత్నూర మండల వ్యవసాయ విస్తరణ అధికారిగా విధులు నిర్వహిస్తూ నూతంగా తెలంగాణ గజిటెడ్



ఆఫీసర్స్ అసోసియేషన్ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడీగా ఎన్నికైన సందర్భంగా తమ గ్రామా పెద్దలు వారిని ఘనంగా శాలువాతో సత్కరించి సన్మానం చేసారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ నరాల రవీందర్,తాజా మాజీ బత్తుల గంగారాం,నరాల శ్రీనివాస్,పాటిల్ సోమన్న,జాదవ్ తుకారాం, కదం సాంబాజీ, కాండ్లి కృష్ణం రాజు, లచ్చన్న, గోపుల వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద యువతి వివాహానికి యువత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆర్థిక చేయూత

**రామకృష్ణాపూర్, డిసెంబర్ 07, సూర్య మేజర్ న్యూస్.**

క్యాతనపల్లి మున్సిపాలిటీ 21వ వార్డు భగత్ సింగ్ నగర్ కు చెందిన నిరుపేద కుటుంబమైన మణెమ్మ కుమార్తె శ్రీలేఖ వివాహం ఈ నెల 8వ తేదీన కలదు...వివాహ ఖర్చులకి వారికి ఇబ్బందిగా ఉందనీ స్థానికులు రామకృష్ణాపూర్ యువత స్వచ్ఛంద సంస్థ కి సమాచారం ఇవ్వడం జరిగింది, ఆ సంస్థ వారి ఆర్థిక పరిస్థితినీ దాతల దృష్టికి తీసుకువెళ్లడంతో డోనేషన్స్ ద్వారా వచ్చిన 10,000/- రూపాయలు ఆర్థిక సహాయాన్ని తవక్కల్ విద్యాసంస్థల అధినేత అబ్దుల్ అజీజ్ చేతుల మీదుగా నిరుపేద కుటుంబానికి అందించడం జరిగింది, అలాగే నాజ్ ఫౌండేషన్ తరుపున సాధిక్ డ్రెస్సింగ్ టేబుల్ ఇవ్వడం జరిగింది.. యువత జనం కోసం స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేష్ ఉపాధ్యక్షుడు వెరైటీ తిరుపతి, ప్రధాన సలహాదారు బింగి శివకిరణ్,



కాంగ్రెస్ పార్టీ మైనారిటీ ప్రెసిడెంట్ లాడెన్ ,గంగారపు సత్యపాల్ ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది... ఇప్పటి వరకు దాతల సహకారం తో అనేక సేవ కార్యక్రమాలు చేయడం జరిగిందనీ రానున్న రోజుల్లో కూడా కష్టాలల్లో ఉన్న వారికి యువత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సేవ కార్యక్రమాలు కోనసాగిస్తమనీ యువత జనం కోసం స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేష్ చెప్పడం జరిగింది.

## కవ్వాల అడవుల్లో పర్యటించిన పిహెచ్ డి విద్యార్థులు

**జన్నారం, డిసెంబర్ 07, సూర్య మేజర్ న్యూస్ :**

కవ్వాల అడవుల్లో శనివారం సఫారీలో హైదరాబాద్ కు చెందిన పీహెచ్ డి విద్యార్థులు పర్యటించారు. సఫారీలో పర్యటిస్తూ కవ్వాల్ అందాలను తిలకించారు. అడవిలో తిరుగుతున్న రకరకాల జంతువులను చేసి సంతోషపడ్డారు. తమ వెంట తెచ్చుకున్న కెమెరాలలో అడవి అందాలతో పాటు జంతువులను బంధించుకున్నారు. మల్యాల వాచ్ టవర్, గొండుగూడా, బైసన్ కుంట, మద్దిపడక, కామన్ పల్లి వాచ్ టవర్, తదితర ప్రాంతాలను సందర్శించారు. కవ్వాల్ అడవుల వివరాలను స్థానిక డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ తిరుపతి, మహమ్మదాబాద్ సెక్షన్ ఆఫీసర్ నహీదా పర్వీన్, జన్నారం బీట్ ఆఫీసర్ శ్రీనివాసులు వివరించారు.



## గైర్హాజరు ఉద్యోగులకు

# ఫ్యామిలి కౌన్సిలింగ్

**మందమర్రి, డిసెంబర్ 07, సూర్య మేజర్ న్యూస్.**

ఏరియాలోని శాంతిఖని, కేకే 5, ఆర్కె ఓసి, కేకే ఓసి గనులలో విధులు నిర్వహిస్తు 100 మస్టర్లు నిండని గైర్హాజర్ ఉద్యోగులకు ఏరియా




జి ఎం దేవేందర్ ఆధ్వర్యంలో పట్టణంలోని సిఈఆర్ క్లబ్ లో శనివారం ఫ్యామిలి కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా జి ఎం దేవేందర్ మాట్లాడుతూ సింగరేణి సంస్థ కల్పిస్తున్న సదుపాయాలు మరెక్కడ లేవని,




సింగరేణి సంస్థలో ఉద్యోగం రావడం మీ అందరి అదృష్టమని, మీ తల్లిదండ్రులు ఉద్యోగం చేసిన సమయంలో ఉన్న పరిస్థితులు ప్రస్తుతం లేవని, కావున ప్రతి ఒక్క ఉద్యోగి తమ యొక్క హాజరు శాతాన్ని పెంచుకొని సంస్థ అభివృద్ధిలో పాలు పంచుకోవాలని అన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఇప్పటి నుండి అయినా ఉద్యోగులు ప్రతినెల 20 మస్టర్ల చేయాలని సూచించారు. కౌన్సిలింగ్ కు 102 మందికి గాను 55 మంది గైర్హాజరు ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులతో హాజరు ఆయినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి ఏరియా బ్రాంచ్ సెక్రటరి సలేంద్ర సత్యనారాయణ, సీఎంఓఏఐ ప్రెసిడెంట్ రమేష్, ఎస్కె గ్రూప్ ఏజెంట్ ఎండి అబ్దుల్ ఖాదీర్, కేకే గ్రూప్ ఏజెంట్ రామదాసు, పర్సనల్ మేనేజర్ ఎస్. శ్యాంసుందర్, సివిల్ ఎస్ఇ జయప్రకాష్, ఏరియా హాస్పిటల్ డాక్టర్ జయవాని, డివై పిఎం విశ్రాంత్, గనుల సంక్షేమ అధికారులు, ఉద్యోగుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## సీఎం కప్ క్రీడోత్సవాలు పాల్గొనే వారు అంతర్జాలంలో నమోదు చేసుకోండి

### - మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్లు

**మందమర్రి, డిసెంబర్ 7, సూర్య మేజర్ న్యూస్.**

ప్రజా ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకుని గ్రామీణ, మండల స్థాయిలో క్రీడ ప్రతిభను గుర్తించి ప్రోత్సాహం కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు సిఎం కప్ - 2024 ను మందమర్రి మండలంలో నిర్వహిస్తున్నామని పట్టణ



మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణానికి చెందిన ఆసక్తి కలిగిన క్రీడాకారులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ నిర్వహిస్తున్న సిఎం కప్ - 2024 లో భాగంగా పట్టణంలోని పురుషులకు, స్త్రీలకు మండల స్థాయి పోటీలు డిసెంబర్ 10 నుండి 12 వ తారీకు వరకు మూడు రోజుల పాటు క్రీడలు నిర్వహిస్తామని తెలిపారు. 36 ఈవెంట్స్ మూడు దశల్లో నిర్వహిస్తున్నామని, మొదటగా అథ్లెటిక్స్, ఫుట్బాల్, కబడ్డీ, కోకో, వాలీబాల్, యోగా ఆరు విభాగాల కింద ఇట్టి క్రీడలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ క్రీడల్లో పాల్గొనేవారు 8 వ తారీకు లోపు https://cmcup2024.telangana.gov.in అనే వెబ్ పోర్టల్ నందు తప్పక తమ పేర్లు, ఇతర పూర్తి వివరాలు నమోదు చేసుకోవాలన్నారు. పైన తెలిపిన ఆట పోటీల కార్యక్రమం గురించి ఏవైనా సందేహాలను నివృత్తి చేసుకునేందుకు పట్టణ మున్సిపాలిటి టిఎంసి ఏ రఘురామ్, 9949439439 చరవాణిలో సంప్రదించగలరని కమిషనర్ తెలిపారు.

## ఈ. వి. ఎం. ల భద్రతపై పటిష్టమైన బందోబస్తు చర్యలు

### - జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి 7 డిసెంబర్ సూర్య మేజర్ న్యూస్**

జిల్లాలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల భద్రతపై గోదాము వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల



అధికారి, కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఈవిఎం గోదామును జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్‌తో కలిసి ఎన్నికల విభాగం అధికారులు, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో సాధారణ తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల గోదాము వద్ద పటిష్టమైన రక్షణ చర్యలు చేపట్టడం జరిగిందని, సి. సి. కెమెరాల ద్వారా నిరంతరం పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. 24 గంటలు సి. సి. కెమెరాలు పని చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## తాండూర్ మండలంలో బంద్‌లో పాల్గొన్న ఆటో డ్రైవర్లు

**బెల్లంపల్లి, డిసెంబర్ 7, సూర్య మేజర్ న్యూస్:**

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వల్ల ఆటో డ్రైవర్లు నష్టపోతున్న, 60మంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్య చేసుకుని చనిపోయిన ప్రభుత్వం పట్టించుకోకుండా ప్రభుత్వ మొండి వైఖరికి నిరసనగా ఈరోజు తెలంగాణ రాష్ట్ర నాన్ పొలిటికల్



జేఏసీ ఇచ్చిన బందు పిలుపులో తాండూర్ మండల్ ఆటో కార్మికులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తాండూర్ మండల్ ఆటో యూనియన్ అధ్యక్షులు మహమ్మద్ హబీబ్ పాషా మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే స్పందించి ఆటో డ్రైవర్లకు నెలకు 15000 వేల రూపాయలు జీవన భృతి ఇవ్వాలని మరియు 1000 కోట్ల రూపాయలతో ఆటో కార్మికుల కోసం సంక్షేమ బోర్డు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు ఎండి హబీబ్ పాషా, ఉపాధ్యక్షుడు చాంద్ ఖాన్, ప్రధాన కార్యదర్శి కొత్త శంకర్, సహాయ కార్యదర్శి పల్లె వెంకటేష్, కోశాధికారులు ఒరగంటి శుభాకర్, రఫీ ఖాన్, మండల ఆటో కార్మికులు పాల్గొన్నారు.

## ముస్లిం మైనార్టీ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాద కార్యక్రమం



**లక్షెట్టిపేట,డిసెంబర్ 7,సూర్య మేజర్ న్యూస్**

మత సామరస్యం శనివారం వెల్లివిరిసింది. పట్టణంలోని హనుమాన్ ఆలయంలో ముస్లిం మైనారిటీ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములకు అన్నప్రసాద కార్యక్రమం మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ షాహిద్ ఆలీ అతని మిత్ర బృందం అయ్యప్ప స్వాములకు మధ్యాహ్నం చేసే బిక్షను అందించారు. అంతకుముందు అయ్యప్ప స్వామి వారికీ పూజ నిర్వహించారు. ఈ నిత్యాన్నదానంలో కేరళకు చెందిన గురుస్వామి పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గురుస్వామి సంజీవ నంబూద్రి మాట్లాడుతూ మనుషులంతా ఒక్కటేనని, మానవత్వన్ని మరిచిపోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో స్వాములు పోడేటి శ్రీనివాస్ గౌడ్, గడ్డం శ్రీనివాస్. కట్ల శంకర్. చాతరాజు రాజన్న, సురేష్ నాయక్, చింతల శ్రీనివాస్‌తో పాటు నాయకులు జగన్మోహన్ రెడ్డి, నవాబ్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత బస్సు ప్రయాణ పథకం రద్దు చేయాలి

### - కడెం మండల ఆటో, టాట మ్యాజిక్ డ్రైవర్లు

**కడెం,డిసెంబర్ 7,సూర్య మేజర్ న్యూస్ :**

నిర్మల్ జిల్లా కడెం మండల కేంద్రంలో మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మండల ఆటో యూనియన్ ఆధ్వర్యంలో కడెం మండల కేంద్రంలోని ప్రధాన రహదారి వద్ద ఆటో,టాట మ్యాజిక్ డ్రైవర్లు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఆటో,టాట మ్యాజిక్ డ్రైవర్ల కుటుంబాల పట్ల అనాలోచితంగా ఆలోచించి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడంతో డ్రైవర్ల కుటుంబాల బ్రతుకులు రోడ్డున పడ్డాయన్నారు. పథకం అమలు చేసి దాదాపు సంవత్సర కాలం గడుస్తున్న తమకు ఎలాంటి న్యాయం చేయకపోవడం బాధాకరమని వెంటనే ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం నిలిపివేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఆటో డ్రైవర్ యూనియన్ నాయకులు ఆటో,మ్యాజిక్ డ్రైవర్లు పాల్గొన్నారు.



## గిరిజనులకు ఆధునిక వైద్యంపై

# ప్రత్యేక అవగాహన కల్పించండి

**బోథ్, డిసెంబర్ 07,సూర్య మేజర్ న్యూస్**

ఆదిలాబాద్ జిల్లా రిమ్స్ ఆస్పత్రిలో జిల్లా ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలు అందిస్తున్నందుకుగాను రిమ్స్ డైరెక్టర్ కి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సన్మానం చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పేద మధ్య తరగతి ప్రజలకు ఆపత్కాలంలో అత్యవసర సేవలు అందిస్తూ ప్రాణాలను కాపాడుతున్నారని , రక్తహీనతతో బాధపడేవారికి రక్త యూనిట్లు అందిస్తున్నారు, ఐటీడీఏ ద్వారా ప్రత్యేక సదుపాయాలు ఏర్పరిచి గిరిజనులకు ఆధునిక వైద్యంపై ప్రత్యేక అవగాహన కల్పిస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భోడ్డు గంగారెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి,యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు బద్దం పోతారెడ్డి, మాజీ ఎంపిటిసి కురుమ మహేందర్,నాయిడి రవిచంద్రన్,పాల శంకర్,కుంట శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## ఆర్థిక సహాయం అందజేత

**ఆదిలాబాదు,డిసెంబర్07,సూర్య మేజర్ న్యూస్**

తాంసీ మండలం వడ్డాడి గ్రామానికి చెందిన పవార్ ప్రవీణ్ కి 15 రోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో రెండు కాళ్ళు విరిగోపోవడంతో ఈ రోజు వారి నివాసనికి వెళ్లి పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిన సామజిక కార్యకర్త ముడుపు మౌనిష్ రెడ్డి.వారివెంట గ్రామస్తులు శ్రీకాంత్ , నాందేవ్ , అశోక్ తదితరులు ఉన్నారు

# గ్రామీణ,పట్టణ ప్రాంత ప్రజలకు ఆర్థిక అక్షరాస్యత పై విస్తృత అవగాహన కల్పించాలి

## - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ ప్రతినిధి,డిసెంబర్7,సూర్య మేజర్ న్యూస్**

గ్రామీణ, పట్టణ ప్రాంత ప్రజలకు ఆర్థిక అక్షరాస్యత పై విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు.

శనివారం కడెం మండల కేంద్రంలోని హరిత రిసార్టులో పట్టణ, గ్రామీణ ప్రాంతాలకు ప్రజలకు అక్షరాస్యతా పై అవగాహన కల్పించేలా వాలంటీర్లకు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని మారుమూల గ్రామాల ప్రజలు సైతం ఆర్థిక అక్షరాస్యత వైపు అడుగులు వేసేలా వారికి విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. ప్రజలందరికీ రోజు వారి జీవితంలో అవసరమయ్యే ఆర్థిక అంశాల అన్నింటిపై అవగాహనను పెంపొందించేలా కృషి చేయాలన్నారు. సైబర్ నేరాలపై బ్యాంకు అధికారులు ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు అందించు అన్ని రకాల పథకాలు, రుణాలు, బీమా సదుపాయాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రభుత్వాలు తక్కువ వడ్డీకే



రుణాలను అందిస్తాయని రైతులు మహిళలు బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకునేలా వారికి వివరించాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జన సురక్ష, పీఎం విశ్వకర్మ, ముద్ర, పీఎంఈజీపి, పీఎం జీవన్ జ్యోతి, అటల్ పెన్షన్ యోజన, పిఎం ఎఫ్ఎంఈ, ఇతర వ్యవసాయ రుణాలపై రైతులకు, ప్రజలకు అవగహన కల్పించారు. రుణాలు పొంది వాటిని సక్రమంగా వినియోగించడం ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని తెలిపారు. అర్హులైన వారు రుణాలు పొంది వ్యవసాయం, వాటి అనుబంధ రంగాలైన డెయిరీ, కోళ్లు, చేపల పెంపకం వంటి రంగాలలో, కుటీర పరిశ్రమ, వ్యాపార, కుల వృత్తులలో అభివృద్ధిని సాధించవచ్చునని తెలిపారు. ప్రభుత్వాలు అందించు వివిధ రకాల బీమా సదుపాయాలు సద్వినియోగం చేసుకునేలా ప్రజలకు విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. మహిళలకు పొదుపు ఆవశ్యకతను వివరించాలని సూచించారు.

జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రాంగోపాల్ మాట్లాడుతూ, ప్రజలకు బ్యాంకింగ్ సేవలపై అవగాహన పెంపొందించేందుకు రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీడ్స్ స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. రైతులు, మహిళా సంఘాలు, యువతకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలు, బీమా సదుపాయం, తదితర బ్యాంక్ సేవలు, అంశాలపై విస్తృత అవగాహన కల్పిస్తారని తెలిపారు. అంతకుముందు వీడ్స్ స్వచ్ఛంద సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ పార్థసారథి ప్రజలకు ఆర్థిక అక్షరాస్యత, బ్యాంకు సేవల వినియోగంపై ఏరియా కోఆర్డినేటర్లకు అవగాహన కల్పించారు.అనంతరం ఆర్థిక అక్షరాస్యత కరదీపికలను అధికారులతో కలిసి కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సుజాత, ఎంపీడీవో అరుణ, ఎస్బిఐ బ్యాంకు మేనేజర్ సంతోష్, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ నరేష్, అధికారులు, సిబ్బంది, సంస్థ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థులు మాస్ కాపీయింగ్ కు

# పాల్పడకుండా కష్టపడి చదవాలి

**భైంసా టౌన్,డిసెంబర్ 07,సూర్య మేజర్ న్యూస్**

భైంసా పట్టణంలోని గోపాల్ రావు పాటిల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరుగుతున్న కాకతీయ యూనివర్సిటీ రెగ్యులర్ పరీక్షలలో భాగంగా




శనివారం జరిగిన ద్వితీయ సంవత్సరం పరీక్షలో కాపీ కొడుతూ ముగ్గురు విద్యార్థులు పట్టుబడగా వారిని డిబార్ చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ కర్రోళ్ల బుచ్చయ్య తెలిపారు.ఇప్పటివరకు రెయిన్బో కళాశాలకు చెందిన 18 మంది, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ముధోల్ కు చెందిన 2,తపస్వీ కళాశాలకు చెందిన 1,మొత్తం 21 మంది ఇప్పటి వరకు డిబార్ అయినట్లు తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థులకు వారు పలు సూచనలు చేస్తూ చక్కగా చదువుకొని పరీక్షలకు హాజరు కావాలని కాపీ కొట్టడం వల్ల డిబార్ అయితే ఒక సంవత్సర కాలం వెనుకబడతారని కావున విద్యార్థులు ఇది గమనించి సహకరించాలని వారు పేర్కొన్నారు.

## ఆటో డ్రైవర్ల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి

**లోకేశ్వరం,డిసెంబర్ 07,సూర్య మేజర్ న్యూస్**

లోకేశ్వరం మండలంలోని ఆటో యూనియన్ డ్రైవర్స్,ఓనర్స్ సమ్మె నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం వల్ల తమ తమకు ఆదాయం లేక కుటుంబాలు వీధిన పడిన పరిస్థితులు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం తమకు సంవత్సరానికి 20వేల ఆర్థిక సహాయం ప్రకటించి ఆదుకోవాలని అన్నారు.ఆటో యూనియన్ లీడర్ పోల్కం లక్ష్మణ్, గజ్జరం, అజిత్, సలీం,రవి,షారుక్,యోగి,సోయాబ్,షఫీ ఇతర డ్రైవర్లు పాల్గొన్నారు.




# యాసంగి పంటలపై రైతులకు అవగాహన సదస్సు

**మందమర్రి,డిసెంబర్7, సూర్య మేజర్ న్యూస్**

యాసంగిలో వరి విత్తనాల ఎంపిక, నారు మడి యాజమాన్యంపై శనివారం మండల పరిధిలోని ఊరు మందమర్రి గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మండల వ్యవసాయ అధికారి జి కిరణ్మయి, వ్యవసాయ విస్తరణ అధికారి ముత్యం తిరుపతిలు గ్రామ రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు తక్కువ పంట కాల పరిమితి అనగా 125 నుంచి 135 రోజులు కలిగి వివిధ చీడ పీడలను తట్టుకొనే గుణమున్న మేలైన విత్తనాలను ఈ నెల డిసెంబరు లోనే నార్లు పోసుకోవాలని, ఒక ఎకరాకు రెండు గుంటల నారు మడి ని రెండు మూడు సార్లు బాగా దున్ని ,చదును చేసిన తరువాత 1.5 నుండి 2 మీటర్ల వెడల్పుతో 4 నుంచి 6 ఇంచుల ఎత్తులో పొడవాటి బెడ్లు గా తయారు చేసుకొని నీటిని తీసివేయుటకు కాలువలు ఏర్పాటు చేసుకోవాలని, పి.ఎస్.బి వంటి మణులు వేసుకోవాలని, వరి విత్తనాలను జీవ శిలింద్ర నాశినులు అంయునటువంటి ట్రీకోడెర్మ లేదా సూడోమోనాస్ వంటి మందులతో విత్తన శుద్ధి చేసి,ఒక రోజు నీటిలో నానబెట్టి,4 నుంచి 6 రోజులు మండే కట్టిన నారును బురద నారు మడిలో అలుకు కోవాలని సూచించారు. అదే విదంగా మొలక అలికే సమయంలో ఒక ఎకరా నారుమడికి 2 కిలోల డీ.ఏ.పి,1.5 కిలోల యూరియా,0.5 కిలోల పోటాష్ వేసుకోవాలని,నారు మడిని చలి నుండి రక్షించుటకు ప్రతి రోజు సాయంత్రం నీళ్లు పెట్టి మరునాడు ఉదయం తీసివేయాలని, అలాగే చలి తీవ్రత బాగా ఎక్కువ గనక ఉంటే రాత్రిళ్ళు వరి గడ్డిని పలుచగా నారు మడి పై



కప్పి ఉదయాన్నే తీసివేయాలని, నాటు వేయుటకు వారం రోజుల ముందు నారు మడిలో పలుచగా నీరు ఉంచి ఎకరానికి 750 గ్రాముల కార్బోఫురాన్ గుళికలు చల్లినట్లైతే ప్రధాన పొలంలో కాండం తొలుచు పురుగు ఉధృతిని తగ్గించుకోవచ్చునని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక రైతులు రాయమల్లు, రాజన్న, వేణు, పర్వతాలు, జయమ్మ, శ్రీను, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ తల్లిగాచాకలి ఐలమ్మనే గుర్తించాలి

## -తెలంగాణ బీసీ హక్కుల నేత సుంకెట పోశెట్టి డిమాండు

**భైంసా టౌన్,డిసెంబర్07,సూర్య మేజర్ న్యూస్**

గతంలో బంగారు కిరీటం ధరించిన ఊహచిత్రాన్ని తెలంగాణ తల్లిగా చూయించిన కెసిఆర్ చేసిన తప్పునే నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్నారని తెలంగాణ బీసీ హక్కుల నేత సుంకెట పోశెట్టి అన్నారు.శనివారం భైంసా పట్టణంలోని తన నివాసంలో పాత్రికేయులతో మట్లాడుతూ అయన ఆవేదన వ్యక్తం చేశారు.ఒకవైపు అణగారిన వర్గాలపై సవతి తల్లి ప్రేమ నటిస్తూనే,మరో వైపు అగ్ర కుల ఆధిపత్య అహంకారాన్ని చూపిస్తున్నారని, బడుగు, బలహీన వర్గాలపై నిజాయితీ,చిత్త శుద్ధి ఉంటె భూమి,భుక్తి, పేద ప్రజల విముక్తి కోసం పోరాడి,తెలంగాణ రైతాంగ పోరాటం చేసిన



తెలంగాణ తల్లి చాకలి ఐలమ్మ ఎందుకు గుర్తుకు రావడం లేదో యావత్ తెలంగాణ బహుజన సమాజానికి సమాధానం చెప్పాల్సిన నైతిక బాధ్యత ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పై ఉందని సుంకెట పోశెట్టి డిమాండు చేశారు.ఇకనైనా సీఎం రేవంత్ రెడ్డి తన రాచరిక ధోరణిని మార్చుకొని తెలంగాణ






తల్లిగా చాకలి ఐలమ్మ ను గుర్తించాలని సుంకెట పోశెట్టి డిమాండు చేశారు.లేని ఎడల రానున్న స్థానిక ఎన్నికలల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొండి వైఖరిని ప్రజలకు తెలియచేస్తామని సవాలు విసిరారు.